అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 24 జూలై 2026 పేజీలు : 04

ఖరీఫ్ కకావికలం..!

- ఎల్-నినో ప్రభావంతో ఉరవకొండ డివిజన్‌లో గణనీయంగా తగ్గిన వర్షాలు
- 42,745 హెక్టార్లకుగాను కేవలం 17,890 హెక్టార్లలోనే పంటల సాగు
- కేవలం 1,454 హెక్టార్లకు పడిపోయిన వేరుశెనగ సాగు విస్తీర్ణం
- కందిను ఆగస్టు 15 వరకు విత్తుకోవచ్చని సూచిస్తున్న అధికారులు
- మరో రెండు మూడు రోజుల్లో విస్తీర్ణం పెరుగుతుందని అంచనాలు

ఉరవకొండ ప్రాంతంలో సాగులో ఉనన వేరుశెనగ, కంది పంటల దృశ్యాలు

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

ఎల్-నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని ఈ ఏడాది ఖరీఫ్‌సాగు కకావికలమైంది. ఖరీఫ్ సాగు ప్రారంభమైన జూన్ నెల మొదట్లో అడపా దడపాగా వర్షాలు కురవగా రెండు మూడు రోజుల క్రితం వరకు కూడా వర్షాల జాడేలేకుండాపోయింది. నిత్యంఆకాశం మేఘావృతమవుతున్నా ఈదురు గాలులు మినహా వర్షాలు కురవకపోవడంతో ఖరీఫ్ పంట కాలం రైతులకు కడగండ్లనే మిగిల్చిందని చెప్పవచ్చు. వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లో ఖరీఫ్ పంట కాలంలో 42,745 హెక్టార్లలో పంటల సాగు అంచనాలు ఉండగా ఈనెల 23వ తేదీ నాటిని కేవలం 17,890 హెక్టార్లలో (18.8శాతం)మాత్రమే పంటలుసాగు కావడం విశేషంగా చెప్పాలి. అందులోనూ ప్రధాన పంట వేరుశెనగ 18,840 హెక్టార్లలో సాగు కావాల్సి ఉండగా కేవలం 1,454 హెక్టార్లలోనే సాగుఅయింది. వివరాల్లోకివెళితే... డివిజిన్ లోని ఉరవకొండమండలంలో ఖరీఫ్ సాధారణసాగు విస్తీర్ణం 8,735హెక్టార్లుకాగా ఇప్పటి వరకు కేవలం 1,370 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి. ఇందులో ప్రధాన పంట వేరుశెనగ 4,839 హెక్టార్లలో సాగు కావాల్సి ఉండగా 250 హెక్టార్లలో, కంది 3,395 హెక్టార్లలో సాగు కావాల్సి ఉండగా 1,050హెక్టార్లలోనేసాగైంది. ఇతరత్రా పంటలు 70 హెకా ర్లలో సాగయ్యాయి. గుంతకల్లు మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 13,878 హెక్టార్లుకాగా ఇప్పటి వరకు కేవలం 2,928 హెక్టార్లలోమాత్రమే పంటలు సాగ య్యాయి. ఇందులో వేరుశెనగ పంట 6,967 హెక్టార్లకుగాను 4,839 హెక్టార్లలో, కంది 5,620 హెక్టార్లకుగాను 2,153 హెక్టార్లలో సాగైంది. ఇతరత్రా పంటలు 196 హెక్టార్లలో సాగయ్యాయి. వజ్రకరూరు మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం 14,785 హెక్టార్లకు గాను ఇప్పటివరకు 12,652 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. ఇందులో వేరుశెనగ పంట 5,773 హెక్టార్లలో సాగు కావాల్సి ఉండగా కేవలం 175 హెక్టార్లలో, కంది 8,358 హెక్టార్లలో సాగు కావాల్సి ఉండగా అత్యధికంగా 12,477 సాగైంది. విడపనకల్లు మండలంలో 5,347 హెక్టార్లలో పంటలు సాగు కావాల్సి ఉండగా కేవలం 940 హెక్టార్లలో మాత్రమే సాగయ్యాయి. ఇందులో 1,261 హెక్టార్లలో వేరుశెనగ సాగు కావాల్సి ఉండగా 450 హెక్టార్లలో, కంది 2,885 హెక్టార్లలో సాగు కావాల్సి ఉండగా 470 హెక్టార్లలో సాగైంది. ఇతరత్రా పంటలు కేవలం 20 హెక్టార్లలో మాత్రమే సాగయ్యాయి. డివిజన్ వ్యాప్తంగా కేవలం 286 హెక్టార్లలో మాత్రమే ఇతరత్రా పంటలు సాగు కావడం విశేషం.

ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ

రెండు మూడు రోజుల్లో సాగు విస్తీర్ణం పెరుగుతుంది:

ఉరవకొండ డివిజన్‌లోని నాలుగు మండలాల్లోనూ మరో రెండు మూడు రోజుల్లో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని ఉరవకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఈ వారంలో ఉరవకొండ, వజ్రకరూరు, గుంతకల్లు, విడపనకల్లు మండలాల్లోని వివిధ గ్రామాల్లో పంటలు పెట్టుకోవడానికి అనువైన వర్షాలు కురిసాయన్నారు. దీంతో డివిజన్‌లో కంది పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం 30శాతం ఉండగా 60 నుంచి 70శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. వేరుశెనగ పంటను ఈ నెలాఖరు వరకే పెట్టుకోవాలని, కంది అయితే ఆగస్టు 15 వరకు కూడా పెట్టుకోవచ్చని రైతులకు సూచించారు. వేరుశెనగ పంట సాగు ఆలస్యం అయ్యే కొద్దీ దిగుబడి తగ్గుతుందని ఏడీఏ వివరించారు.

తుంగభద్ర డ్యాంకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో

- అనంత, కర్నూలు రైతుల్లో ఆశలు
- ప్రస్తుత నీటి నిల్వ 25 టీఎంసీలు
- ఇన్‌ఫ్లో 24,821 క్యూ సెక్కులు

అనంతపురం, జూలై 23 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో పెరిగింది. గత రెండు రోజుల్లోనే దాదాపు రెండు టీఎంసీలకుపైగా తుంగభద్ర డ్యాంకు చేరుకున్నాయి. 2026 సంవత్సరంలో బుధవారం రికార్డు స్థాయిలో నీరు చేరినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఎగువత ప్రాంతాల్లో భారీ వర్షాలు రావడం వల్ల తుంగభద్ర జలాశయానికి నీరు రావడం ఎక్కువైంది. బుధవారం నాటి టనీటి లెక్కలను పరిశీలిస్తే.. టీబీ డ్యాంలో 105.788 టీఎంసీల నీటి గాను 28 టీఎంసీల నీరు ఉంది. డ్యాంలోకి ఇన్‌ఫ్లో పరిశీలిస్తే 24,821 క్యూ సెక్కులు కాగా, అవుట్ ఫ్లో 3,035 క్యూసెక్కులు అని చెప్పవచ్చు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో వర్షాలు వస్తుండటంతో అనంతపురం, కర్నూలు ఆశలు చిగురిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో 40 టీఎంసీల నీరు ఉంటేనే అనంతపురం జిల్లాకు సంబంధించిన హెచ్ఎల్‌సికి నీరు వదిలేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే కర్నూలు జిల్లాకు సంబంధించిన ఎల్ఎల్‌సికి నీరు వదిలే నేపథ్యంలో నీటి ప్రవాహం పెరిగితే అనంతపురం జిల్లాకు కూడా హెచ్ఎల్‌సి ద్వారా నీరు వదిలేందుకు అవకాశం ఉంది. హెచ్ఎల్‌సి నీటిని ప్రధానంగా తాగునీటి ఎద్దడిని నివారించేందుకు మొదటి ప్రాధాన్యతగా అధికారులు ఎంచుకునే అవకాశం ఉంది. రుతు పవణాల ప్రభావం వల్ల మరో వారం రోజులు ఇదే విధంగా వర్షాలు పడితే తుంగభద్ర జలాశయంకు ఎక్కువగా నీరు వచ్చే అవకాశం ఉందని, తద్వారా అనంతపురం జిల్లాకు సంబంధించిన హెచ్ఎల్‌సికి టిబిడ్యాం అధికారులు నీరువదిలే అవకాశం కనిపిస్తోంది. ఇది ఇలాఉండగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితి ఆందోళనకరంగాఉంది. అనంతపురం, కర్నూలు జిల్లాలకు సంబంధించిన హంద్రీనీవా సుజల స్రవంతి పథకం శ్రీశైలం జలాశయంపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వల పరిస్థితి దయనీయంగా ఉంది. శ్రీశైలం జలాశయానికి సంబంధించి బుధవారం నాటి తాజా నీటి లెక్కలను పరిశీలిస్తే జలాశయం పూర్తి సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా ప్రస్తుతం 41.51 టీఎంసీలు మాత్రమే ఉంది. డ్యాం పూర్తి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం నీటి మట్టం 820.89 అడుగులు మాత్రమే ఉంది. దీనిని బట్టి తుంగభద్ర జలాశయంలో ఎప్పుడు లేని విధంగా నీరు అడుగంటిందని చెప్పవచ్చు. అయితే తుంగభద్ర జలాశయం పై భాగంలో కర్ణాటకలో ఉన్న ఆల్‌మట్టి, నారాయణపూర్, జలాశయాల్లో నీటి నిల్వలు పెరుగుతూ వస్తున్నాయి. రిజర్వాయర్ల పై భాగంలో కురుస్తున్న వర్షాల వల్ల 3>>

శరవేగంగా పరిటాల రవీంద్ర సాగునీటి పథకం పనులు

- కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత..

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, జూలై 23 ప్రభాతవార్త

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టు వరకు నిర్మిస్తున్న పరిటాలరవీంద్ర సాగునీటిపథకం పనులుశరవేగంగా సాగుతున్నాయి. రామగిరి మండలం దుబ్బార్లపల్లి సమీపంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ పనులను పరిశీలించారు. రామగిరి పేరూరు డబల్ రోడ్డు బ్రిడ్జి కిలోమీటర్ 50.075 వద్ద, ఎగువపల్లి పేరూరు సోలార్ సింగల్ రోడ్డు కిలోమీటర్ 50.925 వద్ద, మక్కినవారిపల్లి సమీపంలో పేరూరు గరిమేకలపల్లి డబల్ రోడ్డు కిలోమీటర్ 52.910 వద్ద జరుగుతున్న నూతన బ్రిడ్జిల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు కూడా పాల్గొన్నారు. పనులు ఎంత వరకు వచ్చాయి, నాణ్యత ఎలా ఉందన్న విషయాలను ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతంలో సాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించాలని 804కోట్లతో పనులు మొదలు పెట్టామన్నారు. రైతులు కూడా భూములు ఇచ్చారని.. కొంత వరకు పనులు జరిగాయన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అడుగు కూడా పని చేయలేదన్నారు.చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నా.. నీరు వచ్చేందుకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారన్నారు. దీనిపై అనునిత్యం పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఇటీవల హంద్రీనీవా కాలువ పై పర్యటించిన వైసీపీ నాయకులు ఈ పనులు పరిశీలించి ఉంటే బాగుండేదన్నారు. వారు ప్రభుత్వంలో ఏం చేశారు.. ఇప్పుడు ఏం చేస్తున్నారన్నది అర్థమయ్యేదని ఎమ్మెల్యే సునీత అన్నారు.

రూ.8.24 కోట్లతో కళ్యాణదుర్గం-హనిమిరెడ్డిపల్లి రహదారి నిర్మాణానికి శ్రీకారం

- 20 గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం - ఎమ్మెల్యే సురేంద్రబాబు

రహదారికి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు , గజమాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు

కళ్యాణదుర్గం, జూలై 23 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం నియోజకవర్గ గ్రామీణాభివృద్ధికి మరో కీలకఅడుగుపడింది. కళ్యాణదుర్గం నుంచి ముద్దినాయనపల్లి మీదుగా హానిమిరెడ్డిపల్లి వరకు సుమారు 25 కిలోమీటర్ల మేర రూ.8.24 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రహదారి నిర్మాణాన్ని మంజూరు చేయించినందుకు హానిమిరెడ్డిపల్లి, ముద్దినాయనపల్లి తదితర గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఈ రహదారి ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడు తూ, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. ఈ రహదారి నిర్మాణంతో సుమారు 20 గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లభించి, విద్య, వైద్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ రహదారి నిర్మాణం ఇప్పుడు కార్యరూపం దాల్చడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కూటమి 3>>

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.

ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడడమే మా లక్ష్యం..

అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జూలై 23 ప్రభాతవార్త.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్.

మడకశిర నియోజకవర్గ ప్రజలకు ప్రతి గ్రామీణ ప్రాంతంలోనూ తాగునీటి సమస్య లేకుండా చూడడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పేర్కొన్నారు. గురువారం మడకశిర రెవెన్యూ 3>>

ముస్లిం, మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎన్నికల్లో హామీ ఇచ్చాం...అమలు చేశాం - ఉర్దూ పాఠశాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , హాజరైన ముస్లిం మైనార్టీలు, పార్టీ నాయకులు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, జూలై 23 ప్రభాతవార్త

ముస్లిం, మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఉర్దూ (ఎయిడెడ్) పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాఠశాల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. అయితే తాము సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఉర్దూ పాఠశాలను ప్రారంభించామని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో భవన నిర్మాణ పనులను పూర్తిచేసినా, వైసీపీ నాయకుల కుళ్ళుకుతంత్రాల కారణంగా ప్రారంభానికినోచుకోలేదన్నారు. మైనార్టీ విద్యార్థులకు ఉన్నతవిద్యకోసం అప్పటి టిడిపి ప్రభుత్వం 4 కోట్లతో కళాశాల భవనంతోపాటు,హాస్టల్ భవనాలను నిర్మించిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం 50 లక్షల ప్రత్యేక నిధులతో పాఠశాలను ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం : ఎమ్మెల్యే 3>>

ఓకే అధికారికి మూడు పోస్టులు...!

- పెరిగిన తీవ్ర పని ఒత్తిడి - ఇది ఇన్ ఛార్జ్ డీఈఓ పరిస్థితి - తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ

అనంతపురం న్యూటౌన్, జూలై 23 ప్రభాతవార్త

ఇన్ ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు

ఒక అధికారి ఒక పోస్టు బాధ్యతలు నిర్వర్తించడం సాధారణం. అదే అధికారికి మరొక అదనపు బాధ్యతలు రావడం...ఇది చాలదు అన్నట్టు ఏకంగా జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్ ఛార్జ్) గా విధులు నిర్వర్తించాల్సి రావడం కత్తి మీద సాములా మారింది. క్షణం తీరికలేకుండా సదరు అధికారి మూడు బాధ్యతలు చూడాల్సి రావడంతో తీవ్ర పని ఒత్తిడి పెరిగి ఆరోగ్యం పై ప్రభావం చూపుతుంది. ఇది ప్రస్తుత ఇన్‌ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు పరిస్థితి. జిల్లాలో విడపనకల్లు మండల విద్యాశాఖ అధికారి 1గా శ్రీనివాసరావు దాదాపు మూడేళ్లుగా పనిచేస్తున్నారు. ఆయన మండలంలో పనిచేసే అన్ని ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు డిడిఓగా ప్రతినెల జీతాల మంజూరు చేయాలి. అలాగే టీచర్లసర్వీస్ రిజిస్టర్‌లను మెయింటినెన్స్‌చేయాలి. ఇంక్రిమెంట్లు కూడా మంజూరు చేయాలి. ప్రతిరోజు టీచర్స్ ,విద్యార్థుల అటెండెన్స్ పర్యవేక్షించాలి. టీచర్లు లీవు పెడితే లీవు శాంక్షన్ చేయాలి. అప్రూవల్ కూడా చేయాలి. ప్రతినెల ఐదు ప్రాథమిక పాఠశాలలో ఇన్స్పెక్షన్ చేయాలి. పది నుండి 15 పాఠశాలలు తనిఖీలు చేయాలి. ఇన్ని బాధ్యతలు ఉన్న అధికారికి దాదాపు మూడేళ్ల క్రితం అనంతపురం డిప్యూటీ డీఈఓ (ఎఫ్ఎసి) గా అదనపు బాధ్యతలు అప్పగించారు. అనంతపురం డివిజన్ లో దాదాపు 300 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో పనిచేస్తున్న హెచ్ఎం ల సర్వీస్ రిజిస్టర్లను మెయింటెనెన్స్ చేయాలి. ఇంక్రిమెంట్లు కూడా మంజూరు చేయాలి. హెచ్ఎం సెలవు పెడితే సెలవు మంజూరు చేయాలి. అప్రూవల్ కూడా చేయాలి. మండల విద్యాశాఖ అధికారుల సహకారంతో మండలాలను పర్యవేక్షణ చేయాలి. ఎంఈఓ 2 లకు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. సర్వీస్ రిజిస్టర్ లను కూడా మెయింటినెన్స్ చేయాలి. అలాగే ప్రతి నెల 5 హై స్కూల్స్ ఇన్స్పెక్షన్ చేయాలి. దాదాపు 15 నుండి 20 స్కూల్స్ తనిఖీ చేయాలి. ఇలా డిప్యూటీ డీఈఓ గా అదనపు బాధ్యతలు 4>>

టీడీపీ నాయకుడికి ఎమ్మెల్యే అమిలినేని ఘన నివాళి

కంబదూరు, జూలై 23, ప్రభాతవార్త

వెంకటేశులు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు మండలం రాళ్లసంతపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దివంగత పోలినేని వెంకటేషులు వైకుంఠ సమారాధన కార్యక్రమానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హాజరై గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మండలంతో పాటు స్థానిక టీడీపీ నాయకులు కలిసి దివంగత నేత సేవలను స్మరించుకున్నారు. అనంతరం పోలినేని వెంకటేషులు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొని దివంగత నేతకు నివాళులర్పించారు.

ప్రత్యమ్నాయ పంటలపై దృష్టి సారించండి.. ఏవో

డి.హిరెహాళ్ జూలై 23 ప్రభాతవార్త

వ్యవసాయాధికారి

తుంగభద్ర హై లెవెల్ కెనాల్ ఆయకట్టు పరిధిలోని అన్నదాతలు వరి పంట సాగు చేయరాదని ప్రత్యమ్నాయ పంటలపై దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి కృష్ణ కిషోర్ రెడ్డి తెలిపారు. గురువారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ హెచ్ ఎల్ సి ఆయకట్టు రైతులు వర్షాధార పంటలను సాగు చేయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ సంచాలకులు ఆదేశాల మేరకు మండల పరిధిలోని చెర్లోపల్లి, నాగలాపురం, తిమ్మాలాపురం గ్రామాల రైతులు 90 రోజులలో కోతకు వచ్చే పంటలను సాగు చేయాలని ఆయన స్థానిక రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సారి 2026 ఖరీఫ్ లో తుంగభద్ర నుండి హెచ్ ఎల్ సి కి సాగునీటి సరఫరా కష్టమేనని అందుకే వరి పంట సాగు చేసి నష్టపోవద్దని ప్రత్యామ్నాయంగ వర్షాధార పంటలైన జొన్న బి 340, ఎన్ టి జె ఎస్, సి ఎస్ వి 17 రకాలను సాగు చేయాలన్నారు. కొర్ర సూర్యనంది రకం ఎస్ఐఎ 3085, ఎస్ ఐ ఏ 3156 శ్రీలక్ష్మి, ఉలవ రకం పాలెం 1, పాలెం 2, ఏకే 21, ఏకే 42 లను సాగు చేయాలన్నారు. బోరు బావి కింద మొక్కజొన్న రకం ఎన్ కె 6802, అడ్వంట ప్యాక్ 751, కావేరి కెఎంహెచ్ 8333, నూజివీడు, స్వర్ణ, సి పి 509 సాగు చేయాలని ఆయన తెలిపారు. వర్షాధార పంటగ పియోనిర్ 3522, సింజంట ఎన్ కె 30, అడ్వంట ప్యాక్ 740, కావేరి కేఎంహెచ్ 25 కే 45 రకాలను సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారి సూచించారు.

ఏకలవ్య జయంతి వేడుకలను విజయవంతం చేయండి

- కంబదూరు ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు సుబ్బరాయుడు పిలుపు

కంబదూరు, జూలై 23, ప్రభాతవార్త

అధ్యక్షుడు సుబ్బరాయుడు

ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న ఏకలవ్య జయంతి వేడుకలకు ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కంబదూరు ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. కంబదూరు మండల కేంద్రంలోని పాత పెట్రోల్ బంకు సమీపంలో ఏర్పాటు చేసిన ఏకలవ్య విగ్రహం వద్ద ఆయన గురువారం మాట్లాడుతూ, ఏకలవ్య గురుభక్తి, కృషి, అంకితభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజ ఐక్యతను చాటే ఈ జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఏకలవ్యకు ఘనంగా నివాళులర్పించాలని కోరారు. ఈ నెల 25న జరిగే కార్యక్రమంలో ఎరుకుల సేవా సంఘం నాయకులు, సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మారెప్ప, రామంజి తదితరులు పాల్గొన్నారు.

మెగా సమావేశం కార్యక్రమం విజయవంతం చేయండి

డి.హిరెహాళ్ జూలై 23 ప్రభాతవార్త

పాటిల్ మోహన్ రెడ్డి

విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశంకు అతిథిగా హాజరుకానున్న ప్రభుత్వ విప్, రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో నిర్వహించనున్న సమావేశం కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగ పాల్గొంటారని కన్వీనర్ చెప్పారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం విషయమై ఎమ్మెల్యే విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య ప్రాధాన్యతను వివరిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నత చదువులపై దృష్టి సారించేలా చేపట్టాల్సిన ప్రణాళికలను వివరించనున్నట్లు మండల కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపిటీసిలు, గ్రామ నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, బి.ఎల్.ఎలు, యూనిట్ ఇంఛార్జిలు, పార్టీ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజా రక్షణ మనందరి బాధ్యత : ఎస్ఐ సురేష్

రాయదుర్గం టౌన్, జూలై 23 ప్రభాతవార్త

పట్టణ శివారు ప్రాంతాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ప్రజా రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని రాయదుర్గం ఎస్ఐ సురేష్ సూచించారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని పట్టణ శివారులోని బీటీపీ లేవటనందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో జాగ్రత్త వహిస్తూ కొత్త వ్యక్తులు వచ్చిన వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. యువకులు పదార్థాలకు తావివ్వకుండా బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు. రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే పోలీసలకు సమాచారం అందించి సహకరించాలన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టేందుకు శక్తి యాప్ను ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానిక నివాసులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

నీట్ పేపర్ లీక్ నిరసనకు కాక్రోచ్ జనతా పార్టీకి ప్రజా, విద్యార్థి సంఘాల మద్దతు

కంబదూరు, జూలై 23, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ ఘటనపై నిరసనగా కాక్రోచ్ జనతా పార్టీ ఇచ్చిన దేశవ్యాప్త ఆందోళన పిలుపుకు కంబదూరు మండలంలోని పలు ప్రజా, విద్యార్థి సంఘాలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థలో పారదర్శకత నెలకొల్పాలని, నీట్ పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఘటనలను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు మేరకు కంబదూరు మండలంలో నేడు విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలని ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో చేపట్టే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలల పాటు రద్దు

: ఆర్టిఏ అధికారులు

- రూ.10 వేలు జరిమానా విధించిన న్యాయస్థానం

- మద్యం సేవించి డ్రైవింగ్‌లో పట్టుబడితే చర్యలు తప్పవు

- హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జూలై 23 ప్రభాతవార్త

రోడ్డు భద్రతకు విఘాతం కలిగించే విధంగా మద్యం సేవించి వాహనం నడిపే వారిపై పోలీసులు మరియు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా కఠిన చర్యలు చేపట్టినట్లు హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ పేర్కొన్నారు. చిలమత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం ఇప్పటికే 10 వేల రూపాయల జరిమానా విధించగా, తాజాగా అతని డ్రైవింగ్ లైసెన్స్‌ను మూడు నెలలపాటు సస్పెండ్ చేస్తూ రవాణా శాఖ అధికారి కరుణసాగర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలియజేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, హిందూపురం అడిషనల్ ఎస్పి కెవి మహేష్ ఆధ్వర్యంలో చిలమత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్ఐ శ్రీధర్ తమ సిబ్బందితో కలిసి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో చిలమత్తూరుకు చెందిన కెఎన్ కుమార్‌రాజా అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడన్నారు. ఈ కేసులో కోర్టు అతనికి 10 వేల జరిమానా విధించిందన్నారు. పోలీసులు మోటార్ వెహికిల్స్ యాక్ట్ సెక్షన్ 185 కింద కేసు నమోదు చేసి సంబంధిత నివేదికను ఆర్టీఏ అధికారులకు పంపగా విచారణ అనంతరం ఆర్టీఏ అధికారులు అతని డ్రైవింగ్ లైసెన్స్‌ను మూడు నెలలపాటు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. పోలీసులు – రవాణాశాఖ సంయుక్త కఠిన చర్యలు : డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిపై పోలీసులు మరియు రవాణాశాఖ అధికారులు సంయుక్తంగా కఠిన చర్యలు చేపడుతున్నట్లు హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ పేర్కొన్నారు. జరిమానాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు లేదా సస్పెన్షన్ వంటి చర్యలు కూడా తప్పవన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సిఐ తెలియచేశారు.

ఐఐటీ, నీట్ ఇంటిగ్రేటెడ్ జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన నేషనల్ పాఠశాల విద్యార్థులు

విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ కౌసల్య

కనేకల్లు జూలై 23 ప్రభాతవార్త

కణేకల్లు మండల కేంద్రంలోని ప్రముఖ విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఇటీవల నిర్వహించిన దేశవ్యాప్త "ఐఐటీ/నీట్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్1 (సీబీఎస్ఈ మరియు ఏపీ)" పరీక్షలో కణేకల్లుకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఘనవిజయం సాధించారు. నేషనల్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న జి. ఖుబైబ్ అహ్మద్, సీబీఎస్ఈ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిలబస్ ఆధారంగా దేశవ్యాప్తంగా కఠినమైన పోటీ మధ్య నిర్వహించిన ఈ పరీక్షలో అఖిల భారత స్థాయిలో 46వ ర్యాంకు సాధించారు. అలాగే, కణేకల్లు క్రాస్‌లోని విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చెందిన 6వ తరగతి విద్యార్థి బీ. నవీన్ అఖిల భారత స్థాయిలో 211వ ర్యాంకు సాధించి ప్రతిభను నిరూపించుకున్నారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి, కణేకల్లు ప్రాంతానికి మరియు పాఠశాలలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులు ఖుబైబ్ అహ్మద్, బీ. నవీన్‌లను నేషనల్ స్కూల్ కరెస్పాండెంట్ కౌసల్య, విద్యా నికేతన్ కరెస్పాండెంట్ యు. రవికుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్లు మాట్లాడుతూ.. పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన ఐఐటీ, నీట్ ఫౌండేషన్ శిక్షణ, విశ్లేషణాత్మక బోధన మరియు విద్యార్థుల కఠోర శ్రమ, పట్టుదలే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా సరైన పునాదితో జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో రాణించగలరని మన విద్యార్థులు నిరూపించారని కొనియాడారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలలకు, తల్లిదండ్రులకు మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. జాతీయ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను స్థానికులు, తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలతో ముంచెత్తారు.

ధర్నాను విజయవంతం చేయండి

పిలుపునిచ్చిన సిఐటియు నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జూలై 23, ప్రభాతవార్త

కరపత్రాలను విడుదల చేస్తున్న సిఐటీయు నాయకులు

కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ జూలై 30న జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు కళ్యాణదుర్గం తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అచ్యుత్ ప్రసాద్, సీఐటీయూ అధ్యక్షుడు రంగనాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2011 నుంచి ఇప్పటి వరకు కనీస వేతనాలను ప్రభుత్వం సవరించకపోవడంతో ప్రతి కార్మికుడు నెలకు రూ.7 వేల నుంచి రూ.10 వేల వరకు నష్టపోతున్నారని ఆరోపించారు. దీంతో కార్మికులపై తీవ్ర శ్రమదోపిడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరామిరెడ్డి సంస్థ కార్మికులకు బకాయి వేతనాలు, పీఎఫ్ నిధులు వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి యూనియన్ జిల్లా కోశాధికారి వన్నూరు స్వామి, నాయకులు బాషా, రామాంజి, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

దైవ సన్నిధిలో... భక్తి భావంతో

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న..జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు జి.ఎం.సురేష్

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సురేష్

గోరంట్ల, జూలై 23 ప్రభాతవార్త

గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన శ్రీమారెమ్మదేవి ఆలయం సన్నిధిలో భక్తి, సేవా భావాల సమ్మేళనంగా గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా శ్రీసత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు జి.ఎం.సురేష్, హాజరై శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం.సురేష్ మాట్లాడుతూ దైవారాధనతో పాటు మానవ సేవను అత్యున్నత ధర్మంగా భావిస్తూ శ్రీమారెమ్మ దేవాలయం ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గతంలో కూడా రెడ్ క్రాస్ సొసైటీ తరఫున ఇక్కడ వైద్య శిబిరాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, సమాజ ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న డాక్టర్ బి.దేవిరాజుస్వామి, ఆలయ ట్రస్ట్ సభ్యులు, రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందాన్ని అభినందించారు. డాక్టర్ బి.దేవిరాజుస్వామి మాట్లాడుతూ "మానవసేవయే మాధవసేవ" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శ్రీమారెమ్మదేవి ఆశీస్సులతో పేద, బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్య సేవలు అందించడం తమ లక్ష్యమని, భక్తి ఉన్న చోట సేవ, సేవ ఉన్న చోట దైవానుగ్రహం ఉంటుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 230 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, మెరుగైన చికిత్స అవసరమైన 25 మందిని తిరుపతిలోని రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రేఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి, శ్రీసత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు జి.ఎం.సురేష్, శ్రీనివాస్‌గుప్తా ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, రామ్మోహన్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, ఆదినారాయణ, సూరి, వైద్య బృందం డాక్టర్లు వెంకటేష్, మనోహర్, పావని, హేశ్విత, తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియకు అన్ని పార్టీలు సహకరించాలి : తహశీల్దార్

సమీక్షలో పాల్గొన్న బిజెపి, టిడిపి, వైసిపి నాయకులు

రొళ్ల జూలై 23 ప్రభాతవార్త

సర్ ప్రక్రియకు ఆయా పార్టీల నాయకులు సహకరించాలని తహశీల్దార్ చంద్రశేఖర్ సూచించారు. గురువారం రొళ్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 30,774 ఓటర్లు ఉండగా వీటిలో దొంగ ఓట్ల తొలగింపు,కొత్త ఓటర్ల నమోదు జరిగినట్లు వివరించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు, రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొని సహకరించాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు. ఆయా పార్టీ నాయకులు పోలింగ్ బూతుల వారీగా మ్యాపింగ్ మరియు ఓటర్ల వివరాలను పరిశీలించుకోవాలన్నారు. వలస వెళ్లిన వారికి సమాచారం అందించి ఎన్యూమరేషన్ ఫారాలు ఇచ్చేలా నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగి ఇవ్వకుంటే ఓటు హక్కు కోల్పోతారని స్పష్టం చేశారు. ఆగస్టు 3నాటికి 100 శాతం సర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందనీ ఆయా పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బద్రీ నాయక్, టిడిపి నుంచి యువ నాయకులు మీసేవ వెంకటేష్, జనసేన పార్టీ అధ్యక్షులు రంగస్వామి, వైసిపి పార్టీ అధ్యక్షులు సంతోష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వినియోగంలోకి ఎస్డబ్ల్యూపిసి షెడ్

హిందూపురం టౌన్ జూలై 23 ప్రభాతవార్త

వార్త ప్రభావం

కొటిపి పంచాయతీ కేంద్రంలో ఉన్న ఎస్డబ్ల్యూపిసి షెడ్డును గురువారం సందర్శించి వినియోగంలోకి తీసుకువచ్చిన ఎంపీడీవో దామోదరమ్మ, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్. బుధవారం ప్రభాతవార్త దినపత్రికలో స్వచ్ఛ గ్రామ లక్ష్యం గాలికి పేరుతో ప్రత్యేక కథనం వెలువడిన విషయం పాఠకులకు తెలిసిందే దీనిపై స్పందించిన మండల ఎంపీడీవో దామోదరమ్మ, డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ లు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఎస్డబ్ల్యూపిసి షెడ్డు పరిసర సమీపంలో శుభ్రత పనులతో పాటు, షెడ్డు చుట్టూ కంచె ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో చెత్త దిబ్బలను సిబ్బందితో తొలగింపజేసి అదేవిధంగా ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శికి మెమో కూడా జారీ చేసిన అధికారులు.

పంటల భీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి ఎ ఓ

పంటల బీమా పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూలై 23 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని పిల్లలపల్లి మరియు సంతే కొండాపురం గ్రామాలల్లో పంటల భీమా పథకాల అవగాహన కార్యక్రమంఎ ఓ ఆధ్వర్యంలో నిర్వహించ్నుడ జరిగింది మండలంలో ప్రధాన పంటలైన వేరుశనగ, కంది, టమోటా పంటలకు పంట వేసిన ప్రతి రైతు సి యస్ సి కేంద్రాలు యందు బీమా చేయించుకోవాలని ఎల్ నినో ప్రభావంతో ఇప్పటివరకు లోటు వర్షపాతం నమోదయిందని, పంట నష్టం నుంచి గటెక్కొనుటకు రైతులు పంటల భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జె యన్ వి గోపాల్ తెలిపారు. వాతావరణ భీమా, ఫసల్ భీమా పథకం క్రింద ప్రీమియం ను రైతులు ఈ నెల 31 లోపు చెల్లించాలని సూచించారు. వాతావరణ భీమా కింద ఎకరాకు వేరుశెనుగకు రూ. 640లు, బత్తాయి రూ. 2750లు, టమోటా రూ. 1600లు, దానిమ్మ కు రూ. 3750లు, పత్తి కు రూ. 1140లు, అరటి కు రూ. 3000లు చెప్పున ప్రీమియం అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ కి చెలించాలన్నారు. ఫసల్ భీమా పథకం కింద కంది పంటకు ఎకరాకు రూ. 80, మొక్కజొన్న రూ. 330, వరి రూ. 410, జొన్న రూ. 210, ఆముదం రూ.200 ఎర్రమిరప రూ 1440 ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స కంపినికి చెలించాలని తెలిపారు. భీమా పథకానికి పార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి అనేది తప్పనిసరిగా సూచించారు. భీమా చేసుకొనుటకు సి యస్ సి కేంద్రాలు సంప్రదించి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ మరియు స్వీయ ధ్రువీకరణ సమర్పించి పంటల బీమా చూసుకోవచ్చని తెలియ చేసారు పంటల బీమా చేసుకొనుటకు జూలై 31 వరకు మాత్రమే అవకాశం ఉన్నది కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేయడం అయినది. ఆలెడీ లోను తీసుకున్న రైతులు వేరుశెనగ కాకుండా వేరే పంట పెట్టినపుడు సంబంధిత బ్యాంకు కు 29/7/2026 లోపు వెళ్ళి అప్ట్ అవుట్ ఫారం ఇచ్చి వేసిన పంట నమోదు చేపించుకోవాలి అని సూచించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ క్రాప్ ఇన్సూరెన్స్ కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏఐసి యల్ .బయ రెడ్డి వ్యవసాయ సిబ్బంది, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ జిల్లా అధికారి యన్ దాను, ఇన్సూరెన్స్ కంపెనీ మండల ప్రతినిధి ఎస్ వెంకటేశులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లోకి 2024 ఫసల్ బీమా సొమ్ము..!

- మోబైల్ ఫోన్లకు సంక్షిప్త సమాచారం, హర్షం వక్తం చేస్తున్న రైతులు

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త



బ్యాంకు ఖాతాల్లోకి జమ

2024 ఖరీఫ్, పంట కాలానికి సంబంధించిన ఫసల్ బీమా సొమ్ము బ్యాంకు ఖాతాల్లోకి జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మధ్యాన్నం నుంచి రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్‌లు రావడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోతోంది. గత 2024లో ఖరీఫ్ పంట కాలనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వమే రైతుల తరపున కంది, మిరప, మొక్కజొన్న పంటలకు బీమా ప్రీమియం చెల్లించగా ఆయా పంటలను ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులకు ఇప్పుడు బీమా పరిహారం విడుదలైందని వ్యవసాయశాఖ అధికారుల ద్వారా తెలుస్తోంది. రబీ పంట కాలానికి సంబంధించి పప్పు శెనగకు రైతులే బీమా ప్రీమియం చెల్లించగా వారికి కూడా బీమా సొమ్ము ఖాతాల్లో జమ అయినట్లు తెలుస్తోంది. ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో మిరప సాగు చేసిన పలువురు రైతులకు ఏకంగా 2 నుంచి 5 లక్షల రూపాయల వరకు బీమా ఖాతాల్లో జమ అయినట్లు తెలుస్తోంది. వస్తుందో రాదో కూడా తెలియని బీమా సొమ్ము ఖాతాల్లో జమ అయిందని మోబైల్ ఫోన్లకు మెజేస్‌లు వస్తుండటంతో రైత

03ATP27.qxd:03ATP27.qxd 24/07/26 10:48 PM Page 1

మచ్చా దత్తారెడ్డి సూపర్ బ్యాటింగ్ విధ్వంసం

- ప్రకాశం జట్టుపై సిక్సర్ల వర్షం
- 8 ఎనిమిది సిక్సర్లు 6 ఆరు ఫోర్ లతో45 బంతుల్లో 89 పరుగులు
- అండర్ 23 ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో

రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి

అనంతపురం, జులై 23 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి మరోసారి రాణించారు. ఇప్పటికే రెండు అర్ధ సెంచరీలు సాధించిన మరల మూడో మ్యాచ్‌లో కూడా సూపర్ బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించారు. సెంచరీ మిస్ చేసుకున్నారు. విజయనగరంలో జరుగుతున్న అండర్-23 ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో ప్రకాశం జట్టుపై కేవలం 45 బంతుల్లో 89 పరుగులు సాధించారు 8 సిక్సర్లు ఆరు ఫోర్ లతో ప్రకాశం బౌలర్లపై విరుచుకుపడ్డారు గ్రౌండ్ నలుమూలల సిక్సర్ల వర్షం కురిపించి ఆకట్టుకున్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని నార్త్ జోన్ అకాడమీలో జరుగుతున్న అండర్-23 ఇంటర్నల్స్ క్రికెట్ పోటీల్లో అనంతపురం జిల్లా జట్టు ప్రకాశం జిల్లా జట్ల మధ్య గురువారం ఉదయం మ్యాచ్ ప్రారంభమైంది. బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం జిల్లా జట్టు 20 ఓవర్లలో 195 పరుగులు సాధించి ఏడు వికెట్లు కోల్పోయింది. అందులో ఓపెనర్ రంజీ క్రికెటర్ మచ్చ దత్తారెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రతిభతో 89 పరుగులు సాధించడంతోపాటు రాణించడంతో అనంతపురం జిల్లా జట్టు భారీ స్కోర్ చేసింది మనోజ్ కుమార్ 32 పరుగులు ప్రదీప్ రెడ్డి 22 పరుగులు రేహాన్ 28 పరుగులు మల్లికార్జున 12 పరుగులు చేసి అనంతపురం జట్టు భారీ స్కోర్ చేయడానికి దోహదపడ్డారు.

విద్యార్థి సంఘాల బంద్‌కు సంపూర్ణ మద్దతు

- ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ నాయకులు

నీట్ పరీక్ష పత్రాల లీకేజ్ వ్యతిరేకంగా తలపెట్టిన బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి తెలిపారు. గురువారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయడానికి ప్రత్యక్షంగా కుల,ప్రజా సంఘాలు పాల్గొంటున్నా యన్నారు. నీట్ పరీక్ష పత్రాలు లీకేజ్ దేశవ్యాప్తంగా నిరసన ఆందోళనలు జరుగుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికే ఢిల్లీ జంతర్ మంతర్‌లో పర్యావరణవేత్త సామాజిక ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్ 21 రోజు ఆమరణ దీక్ష చేస్తే పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి దీక్షను భగ్నం చేశారని అయినప్పటికీ ఉద్యమం ఆగలేదని సీజేపి అధినేత అభిజిత్ దీప్కే దీక్షకు దిగడంతో ఉద్యమం మరింత ఉపందుకుందన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ నగర కార్యదర్శి దావీద్, నాగభూషణ, అంబేద్కర్ యువజన సంఘం తిమ్మరాజు, మురళి, దళిత హక్కుల సంఘం కుళ్ళాయప్ప, జేఏసీ నేతలు రామాంజనేయులు, రామక్రిష్ణ, ఉదయ్, రమణ, వన్నూరు స్వామి పాల్గొన్నారు.

అందుబాటులో టిసిసి సర్టిఫికెట్లు

అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త

టిటిసి-2025 ఆగస్టు నెలలో జరిగిన పరీక్షకు హాజరై ఉత్తీర్ణతులైన అభ్యర్థులకు, టిసిసి ఫిబ్రవరి 2026 జరిగిన డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్, హైయార్ గ్రేడ్ టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్లు జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి. కావున అభ్యర్థులు ఉత్తీర్ణతులైన అభ్యర్థులు పాస్ అయిన రిజల్ట్ కాపీ / హాల్ టికెట్, మీ యొక్క ఆదార్ కార్డ్ జిరాక్స్ కాపీలతో కార్యాలయము పని వేళలో వచ్చి తీసుకెళ్లగలరని డిఈఓ బి. శ్రీనివాసరావు తెలియజేశారు.

ఆగస్టు 4లోపు వెరిఫికేషన్ చేయించుకోవాలి

అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త

అనంతపురము జిల్లాలో ప్రభుత్వ ఐ.టి.ఐ(బాయ్స్) అనంతపురములో 2026-27 నకుగాను మిగిలిన సీట్స్ కొరకు రెండవ విడత అడ్మిషన్ కౌన్సిలింగ్ కై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆన్లైన్‌లో కోరుతున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్/కన్వీనర్ పి.రాయపురెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఎస్.వి.డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రభుత్వ ఉద్యోగాలపై కెరీర్ అవగాహన

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త

నగరంలోని ఎస్.వి.డిగ్రీ, పీజీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలపై కెరీర్ అవగాహన కార్యక్రమం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ విద్యాభ్యాసంతో పాటు పోటీ పరీక్షలకు కూడా సమాంతరంగా సిద్ధం కావాలని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు వారి భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.వి. ప్రతాప్ రెడ్డి విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షల ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి అవసరం, ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాలు, ఉద్యోగ మేళాలు, అప్రెంటిస్ అవకాశాల గురించి సమగ్రంగా వివరించారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్ మాట్లాడాతూ.. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ కెరీర్‌ను విజయవంతంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.సాయిరామ్ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, కళాశాల విద్యార్థులకు వివిధ ఉపాధి, శిక్షణ మరియు కెరీర్ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పై.జి.జగన్ యాదవ్ కళాశాల అధ్యాపకులు తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకు నూతన వైస్ చైర్మన్లు ఎంపిక

నూతన వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం, జులై 23 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్ బ్యాంక్‌లో బుధవారం పాలకవర్గ సమావేశంలో పాలకవర్గం ముందుగా నిర్ణయించిన మేరకు గత సంవ్సర కాలం నుండి వైస్ చైర్మన్లుగా వ్యవహరించిన వి.జి.సుబ్రమణ్యం, మాగిశెట్టి చంద్ర శేఖర్ తమ పదవికి రాజీనామా చేయగా నూతన వైస్ చైర్మన్లుగా చింతల భాస్కర్, జంగటి శెట్టి రామాంజినేయులుని పాలకవర్గ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేటి నుండి సంవత్సర కాలం నూతన వైస్ చైర్మన్లుగా భాద్యతలు నిర్వహిస్తారు. అదే విధంగా బిఎంఓ (బ్యాంక్ ఆఫ్ మేనేజ్మెంట్) కమిటీని ఏర్పాటు చేస్తూ, పాలకవర్గం నుంచి బిఎంఓ సభ్యునిగా రోళ్ల భాస్కర్‌ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ డా.జె.ఎల్.మురళీధర్ పాలకవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ వారిని సత్కరించారు.

స్టేట్ లెవెల్ పారా స్పోర్ట్స్ మీట్-2026లో జిల్లా దివ్యాంగ విద్యార్థుల జయకేతనం

క్రీడా కారులను అభినందిస్తున్న సమగ్ర శిక్ష, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ టీ.శైలజ

అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి పారా స్పోర్ట్స్ మీట్-2026లో జిల్లా దివ్యాంగ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 8-గోల్డ్ మెడల్స్, 2-సిల్వర్ మెడల్స్, 1-బ్రాంజ్ మెడల్, మొత్తం 11 మెడల్స్ సాధించారు. 7 మంది అనంతపురం జిల్లా దివ్యాంగ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్‌లో రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలబెట్టారు. టి.చిన్న, బి.మధు, యం.సుదర్శన్, టి.రాహుల్, బి.తిలక్, పి.ప్రేమ్‌కుమార్, ఆర్.కృష్ణ ప్రవీణ్ విద్యార్థులు 100 మీటర్లు, 200 మీటర్లు, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో తదితర విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జిల్లా ఖ్యాతిని చాటారు. ఈ సందర్భంగా టీ.శైలజ, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, ఎస్. ఫణిరాజు, సహిత విద్య కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష వారు విద్యార్థులను అభినందించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ పాల్గొన్నారు.

ఎన్.ఎస్.క్యూ.ఎఫ్ వొకేషనల్ ట్రైనర్లకు జీతం పెంపు హర్షణీయం

- ఎపిటీఫ్ జిల్లా అధ్యక్షులు జి.రవీంద్ర

ఎపిటీఫ్ జిల్లా అధ్యక్షులు జి.రవీంద్ర

అనంతపునరం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎన్.ఎస్.క్యూ.ఎఫ్ వొకేషనల్ ట్రైనర్లకు జీతం పెంపుతో పాటు 12 నెలల వేతనం మంజూరు చేయడం హర్షణీయమైన నిర్ణయమని ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు జి.రవీంద్ర పేర్కొన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న వొకేషనల్ ట్రైనర్లకు న్యాయం చేయడమే కాకుండా, వారు విద్యార్థులలో వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి అందిస్తున్న సేవలకు ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపుగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ నిర్ణయం అమలుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్(ఎస్.పి.డి) శ్రీనివాసులు, కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, రాష్ట్రంలోని అన్ని ఎన్.ఎస్.క్యూ.ఎఫ్ వొకేషనల్ ట్రైనర్లకు కనీస వేతనం అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ఎపిటీఫ్ విజ్ఞప్తి చేశారు. వొకేషనల్ విద్యను మరింత బలోపేతం చేయాలంటే ట్రైనర్లకు ఉద్యోగ భద్రత, తగిన వేతనం, సంక్షేమ సౌకర్యాలు కల్పించడం అత్యంత అవసరమని జి.రవీంద్ర అభిప్రాయపడ్డారు.

దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి

- ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో ఘనంగా మెగా మైభారత్ నమోదు అవగాహన

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో మైభారత్ అనంతపురం కేంద్రం సహకారంతో మెగా మైభారత్ నమోదు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైభారత్ ప్రతినిధి, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.బాబా ఫకృద్దీన్, భార్గవి, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డా.మురళి, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, కె.జయ మారుతి, మైభారత్ వాలంటీర్ బి.అంబరీష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు క్యూఆర్ కోడ్‌తో కూడిన మైభారత్ నమోదు అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, యువత తమ మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా మైభారత్ వాలంటీర్లుగా నమోదు చేసుకునే విధానాన్ని వివరించారు. కార్యక్రమం ప్రతి యువకుడు మైభారత్ వేదిక ద్వారా దేశ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలని, సేవాభావం, నాయకత్వం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని అతిథులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

మాజీ టిడిపి బూత్ కమిటీ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

చంద్రహాసను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మాజీ బూత్ కమిటీ సభ్యులు చంద్రహాస ఇటీవల అనారోగ్య కారణాలతో శస్త్రచికిత్స చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకుని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆయన గృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రహాస త్వరలోనే కోలుకుని పార్టీలో చురుకుగా పని చేయాలని ఆకాంక్షించారు.

నిమోజకవర్గ కురుబ సంఘంకమిటీ ఎన్నిక !

నూతనంగా ఎన్నికైన వారిని సత్కరిస్తున్న దృశ్యం

రాప్తాడు, జులై 23 ప్రభాతవార్త

కురుబ సంఘం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిల్లే నరేంద్ర, నియోజకవర్గ అధ్యక్షుడు గిరక మురళి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, రాష్ట్ర కురబ సంఘం కార్యదర్శి పులంపల్లి అశ్వర్త ఆధ్వర్యంలో నిమోజకవర్గ కురబ సంఘం అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ సంఘం కార్యదర్శిగా రాప్తాడు పంపు కొండప్పని అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా వేపచెర్ల అంజి, మహిళా అధ్యక్షురాలుగా కామరూపల్లి మాధవిలత, జిల్లా కార్యదర్శిగా ఆత్మకూరు సనప నీళ్లపాల రామకృష్ణ, నియోజకవర్గం కార్యదర్శిగా బెల్లం మారుతి, బ్యాళ్ల గంగాధర్, సహాయ కార్యదర్శిగా రామగిరి రామలింగలను ఎన్నుకున్నారు. రామగిరి ఏడీసీసీ ప్రెసిడెంట్ బిల్లే ముత్యాలు, ఏపీ స్టేట్ కురబ కార్పొరేషన్ డైరెక్టర్ పాల్యం కాటమయ్య, గరడంపల్లి పోతులయ్య, దండు కేశవ పేరూరు నీటి సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి, బండి శ్రీనివాస్, కనగానపల్లి మండల కాంగ్రెస్ కన్వీనర్ బిల్లే ముత్యాలు, విలేఖరి వీరనారప్ప, ఆకుతోటపల్లి రాగే రామకృష్ణ, పూల నారాయణస్వామి కొండూరి బీరన్న, కురవకుల బాంధవులందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

తుంగభద్ర డ్యాంకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో

మొదటిపేజీ తరువాయి.... ఇన్‌ఫ్లో పెరుగుతున్నాయి. ఆ ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో శ్రీశైలం రిజర్వాయర్‌కు కూడా నీరు వచ్చే అవకాశం కనిపిస్తోంది. కర్ణాటకలోని ఆల్‌మట్టి జలాశయానికి సంబంధించి బుధవారం రోజు 65,752 క్యూ సెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 38,067 ఆల్‌మట్టి రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 123.08 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 103.766 టీఎంసీలు ఉంది. అంటే దాదాపు 84 శాతం నీరు ఆ జలాశయంలో ఉంది. ఆల్ మట్టి రిజర్వాయర్‌కు కింది భాగం కర్ణాటకలో నారాయణపురం డ్యాంలో గరిష్ట నిల్వ సామర్థ్యం 37.64 టీఎంసీలు కాగా, ఇప్పుడు 24.08 టీఎంసీలు ఉంది. నారాయణపురం డ్యాంలోకి 33,405 క్యూ సెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో 2,904 క్యూ సెక్కుల నీరు ఉంది. దీనిని బట్టి కర్ణాటకలోని జలాశయాలు నీటితో నిండే అవకాశం కనిపించడంతో తెలంగాణ, ఆంధ్రలోని జలాశయాల్లోకి నీరు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

ముస్లిం, మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ముస్లిం మత పెద్దలు

మొదటిపేజీ తరువాయి.... గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలకు తాము ఎంతో రుణపడి ఉంటామని కళాశాల ప్రెసిడెంట్ ఇంతియాజ్, ముస్లిం, మైనారిటీ నాయకులు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట తప్పకుండా పాఠశాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో ప్రైవేట్ ఉపాధ్యాయులచే బోధన చేయిస్తున్నామని, రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యాబోధన అందించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ముస్లిం మతపెద్దలు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఆర్డీవో శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, ఎంఈఓ మస్తాన్‌రావు, పార్టీ నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, బండారు ఆనంద్, మాజీ కౌన్సిలర్లు ఉడుదాల ప్రభాకర్, అంజి, నాయకులు గుజరి మహమ్మద్‌ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

రూ.8.24 కోట్లతో కళ్యాణదుర్గం-హానిమిరెడ్డిపల్లి రహదారి నిర్మాణానికి శ్రీకారం

మొదటిపేజీ తరువాయి.... ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంతో అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి విస్తృత చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.అలాగే ఖితల్లికి వందనంఖి పథకం ద్వారా ప్రతి అర్హ విద్యార్థికి సంబంధించిన ఆర్థిక సహాయాన్ని నేరుగా తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం వల్ల విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కలగడంతో పాటు తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ వై.పి. రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి రమేష్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ఏపియుడబ్ల్యూజే నిరంతర కృషి

- ఎపియు డబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్

సమావేశంలో మాట్లాడుతున్న ఏపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్

శింగనమల, జులై 23 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ ఏపియుడబ్ల్యూజే అని జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మైనార్టీ కళ్యాణ ఫంక్షన్ హాల్‌లో ఏపియు డబ్ల్యూజే నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు

నూతనంగా ఎంపికైన ఏపియు డబ్ల్యుజే నియోజకవర్గ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

పయ్యావుల ప్రవీణ్, ట్రెజరర్ చౌడప్ప, జాతీయ కౌన్సిల్ సభ్యులు సనప రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో జర్నలిస్టులకు నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఏపియు డబ్ల్యూజే నిరంతరం పోరాడుతుందని అందులో భాగంగా జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరు, హెల్త్ ఇన్సురెన్స్ ప్రీమియం చెల్లింపు వంటి కార్యక్రమాల్లో నిరంతరం ముందుంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ఏపియుడబ్ల్యూజే అండగా పోరాడుతుందన్నారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎం.బాలరంగారెడ్డి అధ్యక్షతన ఎన్నుకున్నారు. నియోజకవర్గ ఏపియుడబ్ల్యూజే గౌరవాధ్యక్షులుగా హరినాథ్‌రెడ్డి (సాక్షి, పుట్లూరు), అధ్యక్షునిగా తరిమెల నాగేశ్వరరావు(శింగనమల, ఆంధ్రప్రభ), ఉపాధ్యక్షులు-1 నారాయణస్వామి(వార్త, బుక్కరాయసముద్రం), ఉపాధ్యక్షులు-2 శ్రీనివాసరెడ్డి (ప్రజాటీవి, నార్పల), ప్రధాన కార్యదర్శి (జనం) బుక్కరాయసముద్రం మండలం సంయుక్త కార్యదర్శి ఎల్.చంద్రమోహన్ (టివి-5, శింగనమల), సంయుక్త కార్యదర్శి-2 నాగరాజు (సిటీ-24/7 శింగనమల), కోశాధికారి లక్ష్మినారాయణ పబ్లిక్ టుడే (నార్పల), కమిటీ సభ్యులు ఓబుళేసు, జనార్దన్‌రెడ్డి, షేక్షావలి, చంద్ర, దిలీప్, విజయ్‌కుమార్, ప్రభుదాస్, రామాంజినేయులు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడడమే మా లక్ష్యం..

అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మొదటిపేజీ తరువాయి.... డివిజనల్ అధికారి కార్యాలయ ప్రాంగణంలో తాగునీటి సమస్యలు మరియు ఎల్ నినో ప్రభావంపై అనుసరించాల్సిన చర్యలపై డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరా సమస్యలను అధిగమించేందుకు ..24 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర పనులను చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు.తాగునీటి ప్రాజెక్టులు, రిపేర్ల పురోగతిపై జిల్లా వ్యాప్తంగా 600కి పైగా గ్రామాల్లో ఓహెచ్ఎస్ఆర్ (వీబీళీళి), జీఎల్ఎస్ఆర్ (బిలిళీళి) ట్యాంకుల రిపేర్లు, పైప్‌లైన్ లీకేజీల తొలగింపు, ఇతర మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తాగునీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లాలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి ..24 కోట్ల నిధుల ప్రణాళికతో చర్యలు చేపడుతున్నాం.నీటి ప్రవాహం తగ్గినా, పూడిక చేరినా తక్షణమే బోరుబావుల ఫ్లషింగ్ మరియు డిపెనింగ్ పనులను వేగవంతం చేయాలి.ఓహెచ్ఎస్ఆర్, జీఎల్ఎస్ఆర్ నీటి ట్యాంకులకు సంబంధించి చిన్న మరియు పెద్ద తరహా రిపేర్ల ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి.వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: నియోజకవర్గంలోని ప్రజలు రోడ్డు మీదికి వచ్చేవరకు వేచి చూడకుండా, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతీ మండలానికి అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 10 ట్యాంకర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట కొత్త బోర్లు, ప్రత్యేక పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.పంచా

04ATP13.qxd:04ATP13.qxd 24/07/26 10:47 PM Page 1

పంటకు బీమా చేయండి రక్షణ కవచం పొందండి

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలి

ప్రెస్ మీట్‌లో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.సాలురెడ్డి

పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి

అనంతపురం కలెక్టరేట్ జులై 23 ప్రభాతవార్త

పంటకు బీమా చేయండి రక్షణ కవచం పొందాలని, జిల్లాలోని రైతు సోదరులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.సాలురెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో గురువారం పంటల బీమా పథకం ఖరీఫ్ 2026పై జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ మారుతి శ్రీనివాసులుతో కలసి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలురెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయశాఖఅధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2026లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు పునర్వ్యవస్థీకృత వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంల సౌకర్యాలు రాష్ట్రంలోని అందరి రైతులకు కల్పించడానికి అనుగుణంగా జీవో రిలీజ్ చేయడం జరిగిందన్నారు. అనంతపురము జిల్లాలో ఖరీఫ్-2026 సీజన్లో అర్హులైన ప్రతి రైతు పంటల బీమా పథకంలో నమోదు అయ్యేలా వ్యవసాయ శాఖ ప్రత్యేకచర్యలు చేపడుతోందన్నారు. దిగుబడి ఆధారితపంటల బీమాకింద కంది,వరి,జొన్న, మొక్కజొన్న, ఆముదం,మిరప పంటలు నోటిఫై చేయగా, వాతావరణ ఆధారిత పంటల బీమా కింద వేరుశనగ, పత్తి, దానిమ్మ, బత్తాయి, అరటి మరియు టమాట పంటలు నోటిఫై చేయబడ్డాయన్నారు. లో వరి మినహా అన్ని పంటలకు 3107 2026, వరి పంటకు 1508 2026 లో అన్ని పంటలకు 31 072026 చివరి తేదీగా నిర్ణయించబడిందన్నారు. 23 072026 నాటికి శిలీనీతీ క్రింద 19,908 ఋణం పొందిన రైతులు, 1,766 ఋణం పొందని రైతులు, మొత్తం 34,073 హెక్టార్లు, శిజూతీదిఃశీ కింద 25,621 ఋణం పొందిన రైతులు, 30,406 ఋణం పొందని రైతులు, మొత్తం 42,501 హెక్టార్లు బీమా ప్రీమియం చెల్లించడం జరిగిందన్నారు. మొత్తం 76,574 హెక్టార్లకు సంబంధించి బీమా ప్రీమియం చెల్లించడం జరిగిందన్నారు. గత ఖరీఫ్‌లో నమోదైన బీమా విస్తీర్ణంతో పోలిస్తే ఇంకా అధిక సంఖ్యలో రైతులను బీమా పరిధిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలు , గ్రామ సభలు, పొలం పిలుస్తోంది" కార్యక్రమాలు, పోస్టర్లు, బ్యానర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించబడుతోందన్నారు. ఋణం పొందని రైతులు దిళీది కేంద్రాల ద్వారా సులభంగా పంటల బీమాలో నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఈ క్రింది కీలక ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ మారుతి శ్రీనివాసులు మాట్లాడుతూ పంటల బీమా పథకం గొప్ప అవకాశం అని, రైతులు ఈ ఇన్సూరెన్స్ స్కీమ్ నుంచి లబ్ధి పొందాలని కోరారు. బ్యాంకుల నుంచి ప్రతి రైతుకు రుణాలు తీసుకున్నవాళ్ళకి తప్పనిసరిగా బీమా చేయాలని చెప్పడం జరిగిందన్నారు. ప్రతి రైతుకు లబ్ధి కలిగించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రీ ప్లాన్ చేసుకోండి

ఎల్‌నినో నేపథ్యంలో అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం క్రైమ్ జులై 23 ప్రభాతవార్త

అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో నేపథ్యంలో తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీడీఓ దివాకర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారి హరితో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో కారణంగా వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో సాగునీటికే కాకుండా తాగునీటికి కూడా సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీలకు ఎంత మేర తాగునీరు అవసరం ఉంటుందన్నారు. రిజర్వాయర్ నుంచి తగినంత నీరు రాకపోతే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రానున్న రోజుల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నా..తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

జిల్లా కోఆర్డినేటర్‌కు ఘన స్వాగతం

జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే తదితరులు

అనంతపురం క్రైమ్ జూలై 23 ప్రభాతవార్త

అనంతపురం నగరానికి విచ్చేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పార్టీ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. టిడిపి నాయకులు, పార్టీ బలోపేతం, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్ రెడ్డి కి స్వాగతం పలికారు.

క్రీడలతోనే యువతలో ఆత్మ విశ్వాసం

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

అమరావతి ఛాంపియన్ షిప్ కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జులై 23 ప్రభాతవార్త

క్రీడలు కేవలం గెలుపు ఓటములకే పరిమితం కాదని, క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో అమరావతి ఛాంపియణ్ షిప్-2026లో భాగంగా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కదిరి క్యాతిని చాటాలని ఆకాంక్షించారు. ప్రతి క్రీడా కారుడు పూర్తిగా క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, క్రీడా కారులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్టీ విజయమే లక్ష్యంగా.. ప్రతి కార్యకర్త కష్ట పడాలి

- ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జులై 23 ప్రభాతవార్త

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు మనస్సర్థలు వీడి పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న పివిఆర్‌ఫంక్షన్‌హాల్‌లో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల పాలనలో ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథక ఆలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. ఈ నెల 25 నుంచి ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు కార్యకర్తలు 30 నివాస గృహాలను సందర్శించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తోందని, కేంద్రంలో ఉండే నరేంద్రమోదీ నాయకత్వంలో నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. నియోజకవర్గంలోని గాండ్ల పెంట మండలం మల్లమీదపల్లి గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ కోసం భూ సేకరణ పనులు జరుగుతున్నాయాన్నరు. భూ సేకరణ పూర్తి అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని, వచ్చే వేసవి కాలం లోగా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి గాండ్ల పెంట మండలానికి కృష్ణ జలాలు అందిస్తామన్నారు. వచ్చే మూడు నెలల్లో మన ప్రభుత్వం, మన నియోజకవర్గం కార్యకర్తలు, గ్రామస్థాయిలు అహర్నిశలు కష్టపడాలని, మూడు నెలల్లో మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయన్నారు. గ్రామస్థాయిలో ప్రతి ఎన్నిక గెలవాలన్న లక్ష్యంతో ర్పతి కార్యకర్త కష్ట పడాలన్నారు. సర్ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో భాగా శ్రమించారని, కార్యకర్తలకు ఎమ్మెల్యే అభినందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.60 కోట్లతో గోకుళాలు, రహదారి అభివృద్ధి చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని, విబిజిరామ్ జీ పథకం ద్వారా ప్రభుత్వ పనిదినాలను పెంచామన్నారు. వచ్చే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని మిగిలిన రోడ్లని పూర్తి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న స్మశాన వాటికలను పూర్తి చేసే బాధ్యత తమదే అన్నారు. గ్రామస్థాయిలో బూత్ కమిటీలు బలోపేతం కావాలని, మొక్కుబడిగా సమావేశాలు పెట్టకూడదని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

సమావేశానికి హాజరైన నాయకులు కార్యకర్తలు

కూడేరులోని సంగమేశ్వర స్వామి ఆలయంలో చోరీ..!

- ఆలయ తాళాలు బద్దలు కొట్టి లోపలి ప్రవేశించిన దొంగలు

- హుండీను తెరిచి అందులోని నగదు దోచుకెళ్లిన వైనం

- ప్రసిద్ధ ఆలయాల్లో వరుసగా జరుగుతున్న చోరీలు

కూడేరులోని ప్రసిద్ధ జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ ప్రధాన గేటు తాళం పగలగొట్టిన దృశ్యం ,ఆలయంలోని హుండీను బద్దలు కొట్టి నగదు దోచుకెళ్లిన దృశ్యం

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండల కేంద్రంలోగల జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన జోడు లింగాల సంగమేశ్వరస్వామి ఆలయంలో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. దొంగలు ఆలయ ప్రధాన ద్వారం ఇనుప గ్రిల్ తలుపులకు వేసిన తాళాలు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి హుండీను పగలగొట్టి అందులోని నగదును దోచుకెళ్ళారు. హుండీలో దాదాపు 10 వేల రూపాయల వరకు నగదు ఉంటుందని అంచనా వేస్తున్నారు. 15 రోజుల క్రితం హుండీ లెక్కింపు జరిగిందని తెలుస్తోంది. ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు ఆలయం ప్రధాన ద్వారం తెరిచి ఉండి హుండీ పగిలి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న కూడేరు పోలీసులు పరిశీలించి ఆధారాలను సేకరించారు. చోరీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. ఇటీవలి కాలంలో ఉరవకొండ నియోజకవర్గంలోని పలు ప్రముఖ దేవాలయాల్లో వరుస చోరీలు చోటుచేసుకుంటుండటంతో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈనెల 8వ తేదీన జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చోరీ జరగగా, 13వ తేదీన వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని ఆంజనేయ ఆంజనేయస్వామి ఆలయంలోనూ చోరీ ఘటన చోటుచేసుకుంది. అయితే ఈ రెండు చోరీ ఘటనకు సంబంధించి పోలీసులు 15వ తేదీన దొంగలను అరెస్టు చేసి వారి నుండి దోచుకున్న సొమ్మును సైతం రికవరీ చేశారు. ఈ క్రమంలోనే ఆయా దేవాలయాల్లో జరిగిన తరహాలోనే ప్రసిద్ధ జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలోనూ చోరీ జరగడం చర్చనీయాంశమైంది. ఆలయాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేయాలని స్థానికులు పోలీసు అధికారులను కోరుతున్నారు.

బీసీల ఓట్లపై ఉన్న శ్రద్ధ వారికి రక్షణ కల్పించడంలో ఉండదా

- బాధితులకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతాం - వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

అనంతపురంసిటీ , జులై 23 ప్రభాతవార్త

టీడీపీ నేతలకు బీసీల ఓట్లపై ఉన్న శ్రద్ధ వారికి రక్షణ కల్పించడం లో ఉండదా అని వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ విమర్శించారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా తప్పుడు కేసులు బనాయిస్తూ, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, మహిళలపై దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. అక్రమ కేసులు, వేధింపులకు గురవుతున్న ప్రతి ఒక్కరికీ, దాడులకు గురైన బాధితులకు వైసీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాలపై దౌర్జన్యాలు పెరిగిపోయాయని, రాష్ట్రంలో బీసీల పరిస్థితి అత్యంత దారుణంగా మారిందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 2023లో వైసీపీకి చెందిన బీసీ నాయకుడు గోవిందు అల్లుడు జయకుమార్ కొనుగోలు చేసిన 21 ఎకరాల భూమిలో వేసినబోర్లను టీడీపీనాయకులు ధ్వంసం చేశారని, ఆభూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పలుమార్లు అధికారుల చుట్టూ, జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించినా స్పందించకపోవడం బాధాకరం అన్నారు. దీనిపై వెంటనే అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్‌లో నీటి కొళాయి వివాదంలో ఆంజనేయులు అనే వృద్ధుడిని చెప్పులతో కొట్టి అవమానిస్తే.. ఆ వృద్ధుడు ఆత్మహత్య చేసుకోవడం, ఆల మరు అంకె నరేంద్రపై అక్రమంగా దొంగతనం కేసు నమోదు చేయడం వల్ల ఆత్మహత్యకు పాల్పడడం, కనగానపల్లికి చెందిన అంకే నగేష్‌ను టీడీపీ నాయకులు దౌర్జన్యంగా కొట్టి చంపడం.. కళ్యాణదుర్గం తూముకుంట గ్రామానికి చెందిన జగదీష్, ఆయన భార్య రోజాలపై గొడ్డలితో దాడి, అదే కళ్యాణదుర్గం చంద్రకళపై టీడీపీ నాయాకులు దాడడి చేయడం వల్ల ఆత్మహత్య చేసుకోగా, ఆసుపత్రిలో ఆరు నెలలపాటు చికిత్స పొందుతూ చనిపోవడం.. వైసీపీ సోషల్ మీడియా శ్రీకాంత్‌పై అక్రమ కేసులు బనాయించడం, గుంతకల్లు ఎమ్మెల్యే సోదరుడి డ్రైవర్.. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వారిపై దౌర్జన్యంగా దాడులు చేయడం.. అదేవిధంగా కుప్పంలో బీసీ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన ఘటన, గుంటూరులో ఓమహిళను వివస్త్ర చేయడం, బద్వేలు, కర్నూలు, కుప్పం, కృష్ణా జిల్లా.. ఇలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బీసీలపై దాడులుజరుగుతున్నాయన్నారు. ఇది శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ రెండేళ్లుగా ఏదో ఒక ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలపై దాడులు చేయడం చూస్తే ఆ పార్టీ నాయకులపై చంద్రబాబుకు నియంత్రణ లేకపోవడమా లేక బడుగులను ఆర్థికంగా, సామాజికంగా అణగదొక్కేందుకు మీరు అవలంభిస్తున్న నిరంకుశ వైఖరికి నిదర్శనమా.. అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మాత్రమే బీసీలు చంద్రబాబుకు గుర్తుకు వస్తారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి రక్షణను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తమ పార్టీ నాయకులను నియంత్రించలేకపోతోందని, ఈ పరిస్థితి కొనసాగితే వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.సమావేశంలో పార్టీ సీఈసీ సభ్యులు సుగుమంచిపల్లి రంగన్న, బీసీ సెల్ అధ్యక్షులు దేవేంద్ర, రాష్ట్ర మహిళా విభాగం అధికార ప్రతినిధి టి.కృష్ణవేణి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బోనాల హరికృష్ణ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాలపాటి శ్రీనివాసులు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కౌడికి గోవిందు, పార్టీ జిల్లా కార్యదర్శి ఆక్టివిటీ మల్లెల జగదీష్, ఉరవకొండ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు జి.సురేష్, జిల్లా మున్సిపల్ విభాగం కార్యదర్శి వడ్డే రామచంద్ర, బీసీ నాయకులు నిమ్మల నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లబ్బే రాఘవ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

ఓకే అధికారికి మూడు పోస్టులు...!

మొదటిపేజీ తరువాయి.... నిర్వహిస్తున్నారు. డీఈఓ గా పనిచేస్తున్న ప్రసాద్ బాబు దాదాపు రెండు నెలలకు పైగా దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. దీంతో అనంతపురం డిప్యూటీ డీఈఓ గా పనిచేస్తున్న శ్రీనివాసరావుకు ఇన్ ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఇన్ స్టార్ డీఈఓ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి.... పదో తరగతి సప్లిమెంట్ పరీక్షలు, స్పాట్ వాల్యూషన్, ఉమ్మడి జిల్లా విద్యాశాఖ ఉద్యోగులు , టీచర్ లోకల్, నాన్ లోకల్ సీనియార్టీ జాబితా తయారు, ప్లైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానం, మెగా పీటీఎం, తదితర విద్యాశాఖ కార్యక్రమాలు పర్యవేక్షణ, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమిషనర్ నిర్వహించే వెబెక్స్, తదితర కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇలా ఒక అధికారి ఒకవైపు మండల విద్యాశాఖ అధికారి 1 బాధ్యతలు, మరొకవైపు డిప్యూటీ డీఈఓ బాధ్యతలు, ఇవి రెండూ కాకుండా ఇన్ ఛార్జ్ డీఈఓ బాధ్యతలు నిర్వర్తిస్తుండడం వలన తీవ్ర పని ఒత్తిడి పెరిగి ఆరోగ్యం పై ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో ఆయన తనకు ఇన్ ఛార్జ్ డీఈఓ బాధ్యతలు ఎప్పుడు తొలగిస్తారని ఎదురుచూస్తున్నట్లు ఆయన తన సన్నిహితులతో చెప్పినట్లు తెలిసింది. దాదాపు రెండు నెలలకు పైగా డీఈఓ పోస్ట్ ఖాళీగా ఉంది. ఈ విషయం రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు తెలుసు. ఇప్పటికైనా రెగ్యులర్ డీఈఓ ను నియామిస్తారా? లేక మరొక అధికారికి డీఈఓ ఎఫ్ఎసి బాధ్యతలు అప్పగిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

గుండెపోటుకు స్టెమి భద్రం..

- 48 మంది ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ వైద్యులు

- రూ.45వేలు విలువ చేసే స్టెమి ఇంజక్షన్ తో గుండెపోటుకు చెక్

ధర్మవరంటౌన్ జూలై 23 ప్రభాతవార్త

గుండెపోటుకు ఉపయోగించే రూ.45వేలు విలువ గల స్టెమి ఇంజక్షన్,

డాక్టర్ తిప్పేంద్రనాయక్ ఆసుపత్రి సూపరింటెండెంట్,

గుండెపోటు వచ్చిందంటే ఏ క్షణంలో ప్రాణాలు పోతాయో ఎవరికి తెలియదు. గుండెపోటు వచ్చిన బాధితులకు ఈసీజీ తీసి గుండెపోటు వచ్చినట్లు నిర్ధారించిన అనంతరం వైద్యం చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంటారు. ఆ సమయంలో రోగి మృతి చెందే అవకాశాలున్నాయి. వీటన్నిటికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టెమి(టెనెక్ట్స్) ఇంజక్షన్ అందుబాటులోకి తెచ్చారు. గుండెపోటు వచ్చిన రోగికి ఈసీజీ తీసిన అనంతరం గుండెపోటు వచ్చినట్లు నిర్ధారించిన వెంటనే స్టెమి ఇంజక్షన్ వేయడంతో ప్రాణాపాయం నుంచి రోగిని కాపాడవచ్చు.

స్టెమి గ్రూపుతో రోగులకు ఊరట...

ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో స్టెమి గ్రూపు అని ఒక వాట్సాప్, ఆన్లైన్ గ్రూపును ఏర్పాటు చేశారు. ఈ గ్రూపులో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రితోపాటు సవేరా ఆసుపత్రి, పావని ఆసుపత్రిలోని గుండెసంబంధిత వైద్య నిపుణులను సభ్యులుగా చేర్చారు. ఎవరైనా గుండెపోటు వచ్చిందని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే వారికి ఈసీజీ తీసి వెంటనే స్టెమి గ్రూప్లో అప్లోడ్ చేస్తారు. సంబంధిత వైద్యులు ఈసీజీని పరిశీలించి గుండెపోటు వచ్చిందని నిర్ధారిస్తే వెంటనే రోగికి స్టెమి ఇంజక్షన్ వేస్తారు.

48 మంది ప్రాణాలు రక్షించిన స్టెమి ఇంజక్షన్:

ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెపోటు వచ్చిన బాధితులు వచ్చిన వెంటనే ఈసీజీ ద్వారా వారికి గుండెపోటు వచ్చిందని నిర్ధారించి వారికి స్టెమి ఇంజక్షన్ ను వేశారు. ఇలా ఇప్పటి వరకు 48 మంది గుండెపోటు బాధితులకు ఈ ఇంజక్షన్లను వేశారు. గుండెపోటు లక్షణాలతో ఎవరైనా ఆసుపత్రికి వస్తే వారికి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే రూ.45వేలు విలువ గల ఇంజక్షన్ను ఉచితంగా వేసి గుండెజబ్బు నుంచి ప్రాణాలను రక్షిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులు, సుదూరంలోనున్న పెద్ద పెద్ద ఆసుపత్రులకు పరుగులు తీయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఉచితంగా ఇంజక్షన్ వేసి వారి ప్రాణాలను కాపాడుతున్నామని చెబుతున్నారు ప్రభుత్వ వైద్యులు.

గుండెపోటుకు సత్వర పరిష్కారం స్టెమి ఇంజక్షన్: డాక్టర్ తిప్పేంద్రనాయక్, సూపరింటెండెంట్, ప్రభుత్వ ఆసుపత్రి, ధర్మవరం :

గుండెపోటు వచ్చిన బాధితులకు సత్వర పరిష్కారం స్టెమి ఇంజక్షన్. ప్రజలు గుండెజబ్బు రాకుండా షుగర్, బీపీ తగ్గించుకోవాలి. ఆల్కాహాల్, పొగాకు, గ్లుట్కా తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా ప్రతిరోజు ఉదయం వ్య